క్లుప్తంగా

నియామకం


నర్సింగరావు

దేవరుప్పుల: కాంగ్రెస్ జిల్లా సోషల్‌మీడియా కో కన్వీనర్‌గా దేవరుప్పుల మండలంలోని సీర్మాల గ్రామానికి చెందిన సింగారపు నర్సింగరావును నియమించినట్లు ఆయన తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. పదవిని అప్పగించిన పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ కమిటీ సభ్యుడిగా రామరాజు..


వంగ రామరాజు

తరిగొప్పుల: చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడిగా మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన వంగ రామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీసీ కార్యదర్శి రఘునందన్‌రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగుల వినతి

లింగాలఘణపురం: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వినయలతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు అన్వర్, వీరయ్య, సాయబూషన్ తదితరులు ఉన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన గీతకార్మికుడు సుధగాని వెంకన్న గౌడ్ శనివారం తాటి చెట్టుపైనుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. తాటి చెట్టు ఎక్కి దిగే క్రమంలో మోకు జారి కిందపడటంతో తీవ్ర గాయాలు కావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

ఆలయంలో చోరీ



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలోని దుర్గామాత ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన శనివారం జరిగింది. ఆలయ పూజారి నీల మంజుల తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే శుక్రవారం సాయంత్రం గుడి తాళం వేసి ఇంటికి వెళ్లారు. ఉదయం ఆలయాన్ని శుభ్రం చేయడానికి వెళ్లి చూడగా ఆలయ హుండీ పగులగొట్టి ఉంది. దేవత ముక్కుపుడక, వడ్డాణం, ఇత్తడి గంట, హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. మొత్తం రూ.25 వేల విలువైన వస్తువులు దొంగిలించారని, ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య


దుబ్బాక ఐలయ్య (ఫైల్)

రఘునాథపల్లి: అనారోగ్యంతో ఓ వృద్ధుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రఘునాథపల్లికి చెందిన దుబ్బాక ఐలయ్య (80) అనే వృద్ధుడు కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. ఇద్దరు కుమారులు ఉండగా వృద్ధాప్యంతో వారి వద్ద వంతుల వారిగా ఉంటున్నాడు. ఆరోగ్యం సహకరించక పోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఐలయ్య శనివారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'నివేదికలు మార్చిన వారిపై చర్య తీసుకోవాలి'

బచ్చన్నపేట: మండలంలోని నక్కవానిగూడెం శివారు సదాశివపేట గ్రామానికి చెందిన సుభద్ర హత్య కేసులో ఫోరెన్సిక్ నివేదికలను మార్చిన వారిపై చర్య తీసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్య, సుభద్రలను సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించిన వారిని మరింత లోతుగా విచారిస్తే ఇంకొంత మంది బడా నాయకులు బయటకు వస్తారని అన్నారు. సుభద్ర మరణం వెనుక అనుమానం ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు రీ పోస్టుమార్టం చేయించారని, ప్రభుత్వ వైద్యాధికారి ఇచ్చిన రిపోర్టును మధ్యలో పోలీసుల ప్రోద్బలంతో మార్చి తప్పుడు నివేదికను అందించారని ఆరోపించారు. జంట హత్యలు చేసిన హంతకుల వెనుక అధికార పార్టీ బడా నాయకులు ఉన్నారని, వారిని పట్టుకొని విచారించి నిజానిజాలను పోలీసులు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి


మాట్లాడుతున్న ఎంపీపీ అరితాసుదర్శన్‌గౌడ్

తరిగొప్పుల: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అరితాసుదర్శన్ గౌడ్ అన్నారు. ఎంపీఓ అలాం ఆధ్వార్యాన శనివారం స్థానిక రైతు వేదిక భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు సాధించిన ప్రగతిని నివేదించారు. సమయపాలన పాటించని అంగన్‌వాడీ టీచర్లకు మెమో జారీచేయడంతో సరిపెట్టకుండా జీతంలో కోత విధించాలని ఏసీడీపీఓ విక్టోరియా రాణికి ఎంపీపీ సూచించారు. మండల పరిషత్, గ్రామపంచాయతీ నిధులపై ఆడిట్ జిల్లా కేంద్రంలో చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆడిట్‌ను వారివారి గ్రామపంచాయతీల్లో లేదా మండల పరిషత్ కార్యాలయంలో చేయవలసిందిగా ఉన్నతాధికారులను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, తహసీల్దార్ హరిప్రసాద్,వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు మదుసూధన్‌రెడ్డి, జుంలాల్ నాయక్, మంగ, సర్పంచులు,పలు శాఖల అధికారులు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు


మాట్లాడుతున్న ఎంపీపీ జయశ్రీ

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీపీ, జనారోగ్య కమిటీ చైర్‌పర్సన్ చిట్ల జయశ్రీ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జనారోగ్య కమిటీ సమావేశం డాక్టర్ కరుణాకర్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఆస్పత్రిలో మౌలిక వసతులు, రోగులకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు గతంలో ఉన్న ఆస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ స్థానంలో ప్రభుత్వం జనారోగ్య కమిటీగా మార్పు చేసి అందులో ఇద్దరు ఎస్సీ సర్పంచ్‌లు, ఎస్సీ ఎంపీటీసీలకు స్థానం కల్పించడం జరిగిందని, రెండేళ్ల పాటు కొనసాగే కమిటీలో రెండేళ్ల అనంతరం జెడ్పీటీసీ కమిటీ చైర్మన్‌గా ఉండే అవకాశాన్ని కల్పించిందని, ఎంపీపీ వివరించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణ బిల్లు, ఇంటర్‌నెట్ బిల్లు, సబ్ సెంటర్లలో కుర్చీల కొనుగోలుకు తీర్మానం చేశారు. సమావేశంలో తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ మల్లికార్జున్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రాష్ట్ర గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ వాసి, పంచకళా హ్యాండీక్రాఫ్ట్స్ ఆర్టిసన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీడి ప్రసాద్‌ను శనివారం సన్మానించారు. పంచకళా హ్యాండీక్రాఫ్ట్స్‌లో రాష్ట్ర అవార్డు గ్రహీత అయిన జీడి ప్రసాద్‌ను రాష్ట్ర అవతరణ ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్, ఐఏఎస్ డాక్టర్ బుధ ప్రకాష్‌జ్యోతి చేతుల మీదుగా సత్కరించారు. గోల్కొండ హస్తకళ మాజీ మేనేజర్ రజాక్, మసూబ్, శ్రీపని, ఉష తదితరులు పాల్గొన్నారు.

మా బడికి రండి..


ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో మాట్లాడుతున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రఘునాథపల్లి: దూర ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు వెళ్లకుండా చెంతనే ఉన్న మీ గ్రామ బడికి రండి.. మెరుగైన విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫాం అందిస్తాం.. అంకిత భావంతో పని చేస్తామని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శాగ కైలాసం అన్నారు. శనివారం గ్రామానికి వచ్చిన ప్రైవేట్ పాఠశాల బస్సులో వెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థుల వద్దకు హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు చేరుకొని మన బడికి రండి అంటూ బుజ్జగించారు. అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, రాజు, స్వప్న, భిక్షపతి ఉన్నారు.

రాష్ట్ర సమావేశంలో జిల్లా సమస్యలు


మాట్లాడుతున్న ఖాజా షరీఫ్

జనగామ రూరల్: హైదరాబాద్‌లో శనివారం టీఎన్‌జీఓ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ స్థానిక సమస్యలను సమావేశంలో వివరించారు. జిల్లాలో 49 కారుణ్య నియామకాలు పెండింగ్‌లో ఉన్నాయని, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇప్పించి ఆదుకునేలా చొరవ తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు నాగబ్రహ్మాచారి పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలను తిప్పికొట్టండి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి


కరపత్రాలు అందజేస్తున్న దశమంతరెడ్డి

నర్మెట: కేంద్ర ప్రభుత్వం, ప్రదాని మోదీపై రాష్ట్ర మంత్రులు, బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బీజేపీ నాయకులు తిప్పికొట్టాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం వెల్దండలో ఇంటింటికీ కరపత్రాలు, కరదీపికలు, స్టిక్కర్లను పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని చెప్పారు. అన్నయోజన ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధితో రైతుబంధు, కిసాన్ క్రెడిట్ కార్డులు, సబ్సిడీలో ఎరువులు, రూ.12వేల కేసీఆర్ కిట్లలో రూ.6 వేలు కేంద్రం వాటా, ఫసల్‌బీమాయోజన, ఉజ్వల యోజనతో ఉచితంగా వంటగ్యాస్ , 27కోట్ల మంది మహిళలకు ముద్ర రుణ సదుపాయం, పీఎం ఆవాస్‌యోజన ద్వారా గృహనిర్మాణాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం, ఆయుష్మాన్ భారత్ ద్వారా 24కోట్ల బీమాకార్డులు, జన ఔషధితో తక్కువ ధరలో మందుల షాపుల ఏర్పాటు, జీపీలకు 90 శాతం అభివృద్ధి నిధులు కేంద్రమే ఇస్తోందని చెప్పారు. సుమారు 60 సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి పథాన ముందుకు నడిపిస్తున్న మోదీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉన్నారు. కార్యక్రమంలో ధరావత్ రాజు, శాతెల్లి రాజు, మోహన్ భాషా, క్రాంతి, రాజు, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

లింగాలఘణపురం: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన ప్రారంభమైంది. మధ్యాహ్నం 12 గంటల వరకు మండల సభకు ఎంపీటీసీలు ఎవరు హాజరు కాకపోవడంతో కోరం లేనందున మండల సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ చిట్ల జయశ్రీ ప్రకటించారు. వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ మల్లికార్జున్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

మెరుగైన విద్య అందించాలి


పాఠం చెబుతున్న జెడ్పీటీసీ ఇల్లందుల బేబి

జఫర్‌గఢ్: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు పాటుపడాలని జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి), తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సంబంధించిన హాజరు రిజిస్టర్‌తో పాటు మౌలిక సదుపాయాలు, విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు– మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సదానందం, సీతారామయ్య, సర్పంచ్ చంద స్వప్న భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు చిలువేరు శివయ్య పాల్గొన్నారు.

మద్యం ప్రియుల ఆగడాలు


పొలంలో సీసా ముక్కలు


సేకరించిన మద్యం బాటిళ్లు, సీసా ముక్కలు

చిల్పూరు: తొలకరి జల్లులు కురవడంతో పొలాల బాట పట్టిన రైతన్నలకు మద్యం ప్రియుల ఆగడాలు ఇబ్బందిగా మారాయి. పొలాల గట్టున మద్యం తాగి బాటిళ్లను పగుల గొట్టి చుట్టు పక్కల విసిరి వేయడంతో సీసా ముక్కలను తొలగించేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని ఫత్తేపూర్‌లో గత రెండు రోజులుగా రైతులు పొలాలకు వెళ్లగా పగిలిన మద్యం సీసాముక్కలు కనిపించాయి. వాటిని రైతులు బుట్టల్లో సేకరించి సర్పంచ్ రూప్లానాయక్, పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డిలకు చూపించి ఫిర్యాదు చేశారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

పొలాల గట్లు, చెట్ల కింద మద్యం సేవించి ఎంజాయ్ చేసే వారు సీసాలను పగుల గొట్టకుండా ఒక దగ్గర వేయాలే తప్ప విసిరి వేసి రైతులను ఇబ్బంది పెట్టొద్దని సర్పంచ్, కార్యదర్శి అన్నారు. ఇకపై ఎవరైనా పొలాలవెంట మద్యం తాగినట్లు ఫిర్యాదులొస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉచిత వైద్యశిబిరం

తరిగొప్పుల: మండలకేంద్రానికి చెందిన దామెర విక్టర్ జేమ్స్ సతీమణి రీన జ్ఞాపకార్థం శనివారం మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాపిస్టు చర్చి ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్, ఎస్సై దూదిమెట్ల నరేష్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచితంగా వైద్య, కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ దామెర ప్రభుదాస్, యాటెల్లి ఉప్పలయ్య, సామెల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రికెట్ క్రీడలు ప్రారంభిస్తున్న కొమ్మూరి

బచ్చన్నపేట: క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడుతాయని పీసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. యువత అన్నిరంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని నియోజక వర్గంలోని క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఎంపీటీసీ నలగోని పుష్ప బాలకిషన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్, నాయకులు ఆలేటి సిద్దిరాములు, దిడిగ రమేష్, బుచ్చిరాజ్, కొమ్మూరి యువసేన అధ్యక్షుడు దాసరి క్రాంతి కుమార్, అమృతారెడ్డి, సిద్దులు, మోటె శ్రీనివాస బొట్ల నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజ సేవలో ముందుండాలి


యువకులతో బేజాడీ బీరప్ప

జనగామ రూరల్: యువత సమాజ సేవలో ముందుండాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడీ బీరప్ప అన్నారు. శనివారం మండంలోని ఓబుల్‌కేశావాపూర్ , పసరమడ్ల గ్రామాల్లో యువతకు క్రీడా సామగ్రి, క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించడంతో ఉన్నత అవకాశాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


స్టేషన్‌ఘన్‌పూర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముదిరాజ్‌లు


పాలకుర్తి టౌన్: నిరసన తెలుపుతున్న ముదిరాజ్‌లు

స్టేషన్‌ఘన్‌పూర్: ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ డివిజన్ కేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి జంటపట్టణాలకు చెందిన ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో శనివారం అతడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందుగా స్థానిక గాంధీ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీ చేశారు. కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద అతడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్ మత్స్యసొసైటీ చైర్మన్ మునిగెల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పెసరు సారయ్య, గోనెల ఉపేందర్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల లింగం మాట్లాడారు. అగ్రకుల దురహంకారంతో కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. ఎంపీటీసీ మునిగెల రాజు, నాయకులు గోనెల వెంకన్న, కుంభం కుమార్, గోనెల ఉప్పలయ్య, ఊరడి శ్రీను, గోనెల యాదగిరి, మెస్ రాజు, నీల రాజు, మునిగెల రాజు, రమేష్, మధు, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

మీదికొండలో...

మండలంలోని మీదికొండలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య, గొడుగు సంజీవరాజు, మధుసూదన్, అనీల్, వెంకట్రాజ్యం. రాజు, రమేష్, లింగం, రమాకాంత్, శ్రీనిఆవస్, మహేష్, రాజు, నర్సయ్య, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

పాలకుర్తి టౌన్: ముదిరాజ్‌లను అవమానపరచిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని పాలకుర్తి మండల కేంద్రంలో డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మత్స్యపారిశ్రామిక కార్యాలయం వద్ద కౌశిక్‌రెడ్డి దశ్చర్యను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు మామిండ్ల రమేష్, దంపలి సంపత్, దాసరి మధు, రేగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పనులు సక్రమంగా చేయండి


మస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కొడకండ్ల: అవెన్యూ ప్లాంటేషన్ పనులను సక్రమంగా చేయాలని ఎంపీడీఓ సురేందర్‌నాయక్ కోరారు. శనివారం మండలకేంద్రంలో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఆయన సందర్శించి కూలీల మస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరిగే కుమారస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి


జనగామ రూరల్: పథకాలు వివరిస్తున్న నాయకులు


బచ్చన్నపేట: పోచన్నపేటలో..

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇటింటికి తీసుకెళ్లాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని ఓబుల్‌కేశావాపూర్, పసరమడ్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలు బూత్‌ల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర పథకాల ద్వారానే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టనున్నారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, కొంతం శ్రీనివాస్, అఫ్జల్, నవీన్‌కుమార్, నటరాజ్, రాజు, సిద్దులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే సుస్థిర పాలన

బచ్చన్నపేట: బీజేపీ పాలనలోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధికి నోచుకుందని, సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీ భారత్‌ను ప్రపంచదేశాల సరసన నిలిపారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అన్నారు. ఇంటింటికి బీజేపీ, మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా పోచన్నపేటలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలోని అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, కేంద్రప్రభుత్వం అందించిన నిధులను పక్కదారి పట్టించిన విధానాలను ఆయన ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పి బీజేపీని గెలిపించాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, నాయకులు గడ్డోజు రవి, జంజాల సురేష్, సాంబయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] **భూక్య బుజ్జి, భర్త: రాజు, వయస్సు: 42, చిరునామా: 2-177/3, ఫత్తేపూర్ మండి, చిల్పూరు, జనగామ జిల్లా** [illegible] ... 5 దినములలో ... [illegible]

అస్తి షెడ్యూలు: జిల్లా రిజిస్ట్రారు వరంగల్, ఘనపురం (స్టే) జాయింట్ సబ్-రిజిస్ట్రారు పరిధి-4 (2102), జనగామ జిల్లా, ... మండలం ... గ్రామ పంచాయతీ ఫత్తేపూర్, ... సర్వే నెం.781/A & ఇంటి నెం. 2-177/3 గల గృహం & ఖాళీ స్థలం. విస్తీర్ణం 211-83 చ.గ.లు., సమం 177.11 చ.మీ.లు., ... 765-00 చ.అడుగుల గల గృహం & ఖాళీ స్థలము హద్దులు. [illegible]

Sd/- **Y. CHANDRA RUSHI,** B.Sc., LLB.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926


బహిరంగ ప్రకటన

[illegible] శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జనగామ బ్రాంచి ... **మహమ్మద్ షఫీ, తండ్రి: మహమ్మద్ మౌలానా,** చిరునామా: ఇ.నెం.1-16, ... వరంగల్ జిల్లా ... నాలుగు (4) దినములలో ... [illegible]

షెడ్యూలు: ... నెం.4166/2023 ... ఇ.నెం.1-16 ... 150-33 చ.గ.లు ... 125-67 చ.మీ.లు ... [illegible]

Sd/- **Y. CHANDRA RUSHI** B.Sc., LLB
Advocate & Notary, # 1-2-273, Opp: Court, Brundavan Colony, JANGAON Town & Dist. Cell: 9848430926.

నేడు జంగ వీరయ్య సంస్మరణ సభ



జనగామ రూరల్: దివంగత కవి జంగ వీరయ్య సంస్మరణ సభ ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డున ఉన్న విజయ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను తెలంగాణ రచయితల సంఘం, కవులు కళాకారుల ఐక్య వేదిక బాధ్యులు శనివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. సభకు తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కవులు సాంబరాజు యాదగిరి, మాచర్ల భిక్షపతి, పానుగంటి రామ్మూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.